**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 25 జూలై, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ద్వారా సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని కోరుతూ...**

**ఆర్యా,**

రాష్ట్రంలో 22 లక్షలకు పైగా కార్మికులు ఈ సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్నారు. గత అనేక సంవత్సరాలుగా రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా నిర్మాణ రంగంలో ఉపాధి పొందే కార్మికులకు వివిధ సంక్షేమ పథకాలు అమలు జరిగాయి. వెల్ఫేర్ బోర్డు ద్వారా వేలాది మంది వివిధ సంక్షేమ పథకాలకు ఎంపికై లబ్ధి పొందారు. భవన నిర్మాణదారుల నుండి 1 శాతం సెస్ పేరిట వసూలు చేసిన నిధులు అందుకు వినియోగించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా వెల్ఫేర్ బోర్డుకి కేటాయించలేదు. అయినప్పటికీ బోర్డు తన నిధులతో రకరకాల సంక్షేమ పథకాలు అమలు చేసింది. చంద్రన్న భీమా పథకం అమలుకోసం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిధులను గత రాష్ట్ర ప్రభుత్వం తరలించింది. ఇప్పుడు వైఎస్సార్ భీమా అమలుకోసం మిగులు నిధులు పేరుతో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు వందలకోట్లు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిధులు తరలించడం జరిగింది. దీనివల్ల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు విఘాతం కలిగి లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు సంక్షేమానికి నష్టం కలుగుతుంది. అనేక క్లెయిమ్‌లు పెండింగులో ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కారణంగా చూపించి బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేసే పథకాలను ఆపేయడం అన్యాయం. లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా గత అనేక సంవత్సరాలుగా అమలవుతున్న సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు నిధులను తరలించరాదని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి